క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో వందసీట్లకు, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అంచ శివకుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 10లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు


దప్పుచప్పుళ్ల మధ్య బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లిలో అంబేడ్కర్, సుభాష్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎల్లమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో ఆలయానికి తరలివెళ్లారు. నైవేద్యం సమర్పించి అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గట్టు మల్లన్న పెద్దపట్నం



ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిర– హరిదాస్‌నగర్ గ్రామాల్లో గట్టు మల్లన్న పెద్ద పట్నం వేడుకలను యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా గంపలు తీయడం, మైలపోలు, బియ్యం సుంకు, లగ్గం పట్నం, నాగవెల్లి పట్నాల కార్యక్రమాలను ఒగ్గు పూజారులు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణం వైభవంగా జరిపించారు. ఆలయం సుందరీకరణకు తన తండ్రి జ్ఞాపకార్థం పదిర గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కుంబాల సుధాకర్‌రెడ్డి రూ. 3లక్షలతో గ్రానైట్ వేయించారు. యాదవ సంఘం సభ్యులు సుధాకర్‌రెడ్డిని సన్మానించారు. ఒగ్గు పూజారులు మొగుళ్ల గోపాల్, కళాకారుల బృందం ఆటపాటలు, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగం భక్తులతో కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో రెండు గ్రామాల యాదవ సంఘం సభ్యులు, మహిళలు, పూజారులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద శిబిరం

వేములవాడ: రాజన్న ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా బుధ, గురువారాల్లో వేములవాడ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి స్వరూప, డీపీఎం తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగా శిక్షకుడు ఎలిగేటి కృష్ణ, బీ. రిషిక, ఫార్మసిస్ట్ పుష్పలత హాజరుకానున్నారని, దేవస్థానం లడ్డూ కౌంటర్ వద్ద ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యురాలు ప్రమీలాదేవి పేర్కొన్నారు.

మిషన్స్, శాటిలైట్స్‌పై అవగాహన



తంగళ్లపల్లి: మండలంలోని అవునూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో కలాం ఇనిస్టిట్యూట్ యూత్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మిషన్స్, శాటిలైట్స్‌పై మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు ఇస్రో, డీఆర్డీవో వారు తయారు చేసిన అంతరిక్ష నౌకలు, క్షిపణులు, ఉపగ్రహాల నమూనాను ఏర్పాటు చేసి వాటి గురించి వివరించారు. కో ఆర్డినేటర్ సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోయినపల్లిలో144 సెక్షన్

బోయినపల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 27వ తేదీ వరకు మండలంలో (163 సెక్షన్), 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్సై దూలం పృథ్వీధర్‌గౌడ్ మంగళవారం తెలి పారు. ఇద్దరికంటే ఎక్కువమంది గుమిగూడరాదని, గొడవలు పడవద్దని తెలిపారు. బోయినపల్లి హైస్కూల్ పరిసరాల్లో సైతం 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సైపేర్కొన్నారు.

‘విగ్రహం తొలగిస్తే ఆందోళన చేపడతాం’

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన నంది విగ్రహాన్ని తొలగిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హిందూ ఉత్సవ సమితి సభ్యులు అన్నారు. వారు మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రానికి చెందిన కార్వింగ్ కళాకారుడు శ్యామంతుల అనిల్‌కుమార్ సొంతంగా నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, నాలుగేళ్ల క్రితం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కొందరు తొలగించి మరో విగ్రహం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఊరుకునేది లేదని కార్వింగ్ కళాకారుడు అనిల్‌కుమార్ అన్నారు.


కోనరావుపేట: మామిడిపల్లిలో ముస్తాబైన మహదేవ ఆలయం


బోయినపల్లి: విలాసాగర్ త్రిలింగ సంగమేశ్వరస్వామి ఆలయం

శివాలయాలు ముస్తాబు


సిరిసిల్లలో ముస్తాబైన రాజరాజేశ్వర స్వామి ఆలయం

సిరిసిల్లటౌన్/బోయినపల్లి/ఎల్లారెడ్డిపేట/చందుర్తి/కోనరావుపేట: మహాశివరాత్రికి జిల్లాలోని శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ శ్రీరాజ రాజేశ్వరస్వామి, పాత శివాలయం, మడేలేశ్వరాలయం, మార్కండేయస్వామి, విశ్వనాథాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో శివనగర్ ఆలయం నుంచి శోభాయాత్ర నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోయినపల్లి మండలంలోని విలాసాగర్ శ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని రంగురంగు విద్యుద్దీపాలతో అలంకరించారు. బుధవారం నుంచి ఈనెల 28వరకు మహా శివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. విలాసాగర్, దేశాయిపల్లి, బోయినపల్లి, మర్లపేట, నర్సింగాపూర్, జగ్గారావుపల్లి, రామన్నపేట, తడగొండ, రత్నంపేట, కొదురుపాక తదితర గ్రామాలకు చెందిన భక్తులతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఆలయంలో స్వామివారి దర్శనానికి తరలివస్తారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్, రాచర్లగొల్లపల్లి, అల్మాస్‌పూర్ గ్రామాల్లోని శివాలయాలు, అక్కపెల్లిలోని బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా గ్రామాల్లో శివపార్వతుల కల్యాణం జరిపించేందుకు వేదికలను సిద్ధం చేశారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం, వట్టిమల్లలో శివసాయి ఆలయం, కోనరావుపేటలోని హనుమాన్ దేవాలయం, మామిడిపల్లిలోని మహదేవ ఆలయం, కనగర్తిలోని రాజరాజేశ్వరస్వామి ఆలయం, చందుర్తి మండలం ఎన్గల్ శైవ క్షేత్రం ముస్తాబైంది. ఆలయంలో బుధవారం ఉదయం నుంచే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.



చందుర్తి: మండలంలోని మూడపల్లి ఆర్‌అండ్‌బీ నుంచి నర్సింగాపూర్ వరకు పంచాయతీరాజ్ శాఖ రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ముళ్లపొదలతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ ఏఈ, చందుర్తి, సెల్‌నంబర్ : 9866170335

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

‘నిరుద్యోగులను మోసం చేసిన బీజేపీ’


మాట్లాడుతున్న గుంటి వేణు

సిరిసిల్లటౌన్: ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ పదేళ్లుగా నిరుద్యోగులను మోసం చేస్తూ వస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు విమర్శించారు. మంగళవారం సిరిసిల్లలోని కార్మికభవన్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థినే గ్రాడ్యుయేట్లు గెలిపించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంతం రవి, సీపీఐ జిల్లా నాయకులు సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి, అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలి


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ఫేర్‌వెల్ డే నిర్వహించారు. కార్యక్రమంలో డీఐఈవో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. పట్టుదలతో లక్ష్య సాధనకు శ్రమించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్‌తో కలిసి క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, శ్రీనివా సరావు, బుర్ర వెంకటేశం, సామల వివేకానంద, కనకయ్య, చంద్రమౌళి, అరుంధతి, చంద్రశేఖర్, ఆంజనేయులు, విజయ, శ్రీనివాస్, సురేష్, రాజయ్య, శశిధర్, రాజశేఖర్, సుజిత సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పోరాడాలి


మాట్లాడుతున్న రామచంద్రం

ఎల్లారెడ్డిపేట: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు వ్యతిరేకంగా మాలలు పోరాడాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రోడ్డ రామచంద్రం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. మాల సంఘాలను బలోపేతం కోసం నూతనంగా కమిటీలను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం మాల సామాజిక వర్గాన్ని అణచివేయాలని కుట్రలు చేస్తుందన్నారు. మాల సంఘాల నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో మండల అడక్ కమిటీ అధ్యక్షుడు సందీప్, నాయకులు రవి, సురేశ్, సూర్యం, దేవాదానం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన


మాట్లాడుతున్న మోహన్

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్ ఆధ్వర్యంలో సంచార పుస్తక ప్రదర్శన మంగళవారం ఏర్పాటు చేశారు. పాఠశాలలోని విద్యార్థులు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పిల్లలకు కథలు, గేయాలు ఎలా రాయాలో సాహితీ వేత్తలు వివరించారని తెలిపారు. బాలసాహితీ వేత్త గరిపెల్లి అశోక్, బాల సాహితీ వేత్త కందేపి కందేపి రాణి ప్రసాద్, పర్శరాములు, రాజేశ్వర్, రమేశ్, శైలజ, సమత, సాయి ప్రణీత్, నీరజ, సంతోష్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు


విద్యార్థినుల నృత్యాలు

చందుర్తి : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.దేవాజు, అధ్యాపకుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీతోనే పట్టభద్రుల సంక్షేమం

సిరిసిల్లటౌన్: పట్టభద్రుల సంక్షేమం బీజేపీ పార్టీలోనే సాధ్యమని ఆపార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి ఎస్.వి.సుభాష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్లలో పోలింగ్ ఏజెంట్ వర్క్‌షాప్ నిర్వహించగా హాజరై మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ పార్టీ తుంగలో తుక్కిందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏజెంట్ల విధులపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు, సిరిసిల్ల నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బాస సత్యనారాయణ, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి అంబటి బాలేశ్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్, సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మారుత సత్తయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీసీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఎల్లారెడ్డిపేట: గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కామర్స్ విద్యార్థులకు ఎన్ఎస్‌డీఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో క్యాపిటల్ అనలిస్ట్ చంద్రశేఖర్‌రెడ్డి మార్కెట్‌లో పెట్టుబడులు అనే అంశంపై మంగళవారం వెబినార్ ద్వారా అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వ్యాపార సంస్థల్లోనే కాకుండా పెట్టుబడులను క్యాపిటల్ మార్కెట్‌లో ఉన్న షేర్లు, డిబెంచర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లలో పెట్టుబడులు పెట్టి భవిష్యత్‌లో లాభాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వైస్‌ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

బోయినపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా మండలంలోని కొదురుపాక, మాన్వాడ, మల్లాపూర్, కొత్తపేట గ్రామాల్లో మంగళవారం పలువురు యువకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సెస్ డైరెక్టర్ మేడుదుల మల్లేశం మాట్లాడుతూ.. ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యంగా ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పెంచాల మహేశ్, రాజు, జగన్, శ్రీకాంత్, నాగరాజు, వెంకటేశ్, గోవర్దన్, పెరుక మహేశ్ తదితరులున్నారు.

కలెక్టర్‌పై సీఎస్‌కు ఫిర్యాదు


సీఎస్ శాంతకుమారికి ఫిర్యాదు చేస్తున్న మధుసూదనాచారి, తదితరులు

సిరిసిల్లటౌన్: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతి కుమారికి శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు వివేకానంద, డాక్టర్ సంజయ్ మంగళవారం ఫిర్యాదు చేశారు. సిరిసిల్లలో కేటీఆర్‌పై అభిమానంతో ఓ నిరుపేద టీ షాప్ నిర్వహిస్తుండగా.. ట్రేడ్ లైసెన్స్ లేదని షాప్ క్లోజ్ చేయడమే కాకుండా, వ్యక్తిగతంగా ఆ వ్యక్తిని ఇబ్బందుల గురిచేస్తున్నారన్నారు. అధికారం దుర్వినియోగం చేసి ప్రజల్ని భయపెడుతున్నారన్నారు. బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న వారిని అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో అధికారుల పనితీరుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. లేకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ప్రకటించారు.

బీజేపీ నాయకుల ప్రచారం


మల్యాలలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చందుర్తి: మండలంలోని మల్యాల గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యంగా ఓటువేసి అంజిరెడ్డిని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోనరావుపేట: బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో నాగారం, మర్తనపేట, మరిమడ్ల, వట్టిమల్ల, మామిడిపల్లి, వెంకట్రావుపేట, బావుసాయిపే ట, కొండాపూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. అంజిరెడ్డి, మల్కకొమురయ్యకు మొదటి ప్రాధాన్యంగా ఓటువేయాలని ఓట్లు అభ్యర్థించారు. బీజేపీ నాయకులు జవ్వాజి తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, మండల జనరల్ సెక్రెటరీ బైరగోని సురేశ్, మాజీ జెడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు జింక వేంకటి, మ్యాకల ప్రదీప్, ఊరడి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు

ఇల్లంతకుంట: మండలంలోని వంతడుపుల రహీంఖాన్‌పేటలో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ నాగసముద్రాల సంతోష్, బత్తిని స్వామి, సాయ గౌడ్, చిమ్మనగొట్టు శ్రీనివాస్, వజ్జపల్లి శ్రీకాంత్, నరేశ్, తదితరులున్నారు.

ఉర్సు ఉత్సవాలు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో హజ్రత్ సయ్యద్ షావలిలీబాబా రహ్మతుల్లా అలై ఉర్సు ఉత్సవం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జామ మజీద్ నుంచి సందల్ షరీఫ్ (గంధము) , ఊరేగింపు పాత బస్టాండ్ అంబేడ్కర్ చౌరస్తా గాంధీచౌక్ మీదుగా దర్గా వరకు ఊరేగింపు నిర్వహించారు. మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు పాల్గొని ముస్లిలంతో కలిసి ప్రార్థనలు చేశారు. మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ,(మౌలానా) మాజీ అధ్యక్షుడు మహమ్మద్ సలీం, షేక్ యూసుఫ్, సయ్యద్ సమద్, ఖాదర్ , రఫీ, మునీర్, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెగిన విద్యుత్ వైర్.. తప్పిన ప్రమాదం

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండల 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మండలకేంద్రంలో గాంధీ వద్ద విద్యుత్ వైర్ మంగళవారం తెగిపోయింది. లైన్‌మన్ ఎల్లయ్య తన సిబ్బందితో చేరుకొని విద్యుత్‌వైర్లను సరిచేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యం


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రభాకర్

సిరిసిల్లటౌన్: పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ పోరాడుతుందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలో పార్టీ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో వెనుకబడిన వర్గానికి చెందిన బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగందుల వెంకన్న, జిల్లా అధ్యక్షుడు వరదవెల్లి స్వామి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేందర్, ఉపాధ్యక్షుడు గూగులోత్ చంద్ర నాయక్, కోశాధికారి అబ్దుల్లా, పట్టణ అధ్యక్షులు అరకాల రమేష్, ఉపాధ్యక్షులు శెట్టిపల్లి నరేందర్, కుంట శ్రీనివాస్, వెంగల ఆంజనేయులు, బాలరాజు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. జిల్లా గౌడసంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్, కందుకూరి రామగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బండారి శ్రీనివాస్, బాలసాని అంజయ్య, వికృతి పరశురాములు గౌడ్, పరకాల చిన్న అంజయ్య, వికృతి ముత్తయ్య, ఒల్లాల జగన్, తీగల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: బీసీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణగౌడ్‌కు మద్దతు ప్రకటించాలని బీఎస్పీ మండల ఇన్‌చార్జి కుమ్మరి దేవదాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో హరికృష్ణగౌడ్‌కు మొదటి ప్రాధాన్యంగా ఓటువేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

‘పంటలు ఎండిపోతున్నా నీటిని విడుదల చేయరా?’


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ నాయకులు పూటకో మాట మాట్లాడుతున్నారని, పంటలు ఎండిపోతున్నా నీటిని విడుదల చేయడం లేదని మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అందె సుభాష్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం వారు మాట్లాడారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తామంటూ రైతులకు రోజుకో మాట చెబుతున్నారే తప్ప నీటిని విడుదల చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే మల్కపేట రిజర్వాయర్‌ను పూర్తిచేసి ట్రయల్‌రన్ చేసినా నీటిని విడుదల చేయడంలో తాత్సారం ఎందుకన్నారు. సమావేశంలో మండల కోఆప్షన్ మాజీసభ్యుడు జబ్బార్, నాయకులు తిరుపతినాయక్, మందాటి రాము, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాన్ని సందర్శించిన నాబార్డ్ అధికారులు



వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళవారం నాబార్డు అధికారులు సందర్శించారు. నాబార్డు సంస్థ దేశంలో 30 సంఘాలను ఎంచుకోగా, అందులో వేములవాడ సొసైటీ ప్రత్యేక స్థానం దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు నా బార్డు అధికారులను వ్యాపార అభివృద్ధి, ప్రణాళిక కోసం అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, నాబార్డ్ అధికారులు రమేశ్ బాబు, కామేశ్వరరావు, ఏజీఎం నాగరాజు, ప్యాక్స్ వైస్ చైర్మన్ లక్ష్మికాంతరావు, డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, రాజయ్య, రమేశ్, ప్యాక్స్ సీఈఓ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం


బోయినపల్లి: మాన్వాడలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ఇల్లంతకుంట: మండలంలోని వెల్జీపూర్, రహీంఖాన్‌పేట, ఇల్లంతకుంటతోపాటు పలు గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు బొజ్జ శ్రీనివాస్, కనకరెడ్డి, సుధగోని బాలయ్య, అనిల్, మాన్వాటి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఎల్లారెడ్డిపేట: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఎల్లారెడ్డిపేట, రాచర్లగొల్లపల్లి, పదిర, తిమ్మాపూర్, దుమాల, వెంకటాపూర్ గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, తదితరులున్నారు.

బోయినపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డికి మద్దతుగా వెంకట్రావుపల్లి, మాన్వాడ, కొత్తపేట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చేర్మెన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వీసీ. నిమ్మ వినోద్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జంగం అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, యువజనకాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడగాని వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

అన్నదానం

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్ల శివసాయి ఆలయంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆల య కమిటీ చైర్మన్ వడ్డేపల్లి మల్లేశం, అర్చకులు తులసి మొగ్గ కృష్ణస్వామి, భక్తులు పాల్గొన్నారు.